క్లుప్తంగా

నేడు మేడపాటి సీతారామారెడ్డి విగ్రహావిష్కరణ

రాజమహేంద్రవరం సిటీ: కంబాల చెరువు సమీపంలోని ఎమ్మెస్సార్ హైటెక్ బస్టాండ్ వద్ద బుధవారం ఉదయం 10 గంటలకు ప్రజాబంధు, భారత జ్యోతి మేడపాటి సీతారామారెడ్డి విగ్రహావిష్కరణ జరగనుంది. ఈ విషయాన్ని ఎమ్మెస్సార్ ఫౌండేషన్ చైర్మన్, మేడపాటి అనిల్‌రెడ్డి, సెక్రటరీ మేడపాటి షర్మిలారెడ్డి మంగళవారం తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ, టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు హాజరవుతారన్నారు.

త్వరలో కమిటీల ఏర్పాటు


అడపా శ్రీహరి

రాజమహేంద్రవరం సిటీ: వైఎస్సార్ సీపీ నగర కమిటీ త్వరలో మార్పులు చేయనున్నట్లు, అలాగే నూతనంగా డివిజన్ కమిటీలు వేయనున్నట్టు నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి మంగళవారం తెలిపారు. పార్టీ అధిష్టానం ఆదేశాలు, ఎంపీ మార్గాని భరత్ రామ్, సిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ సూచనల మేరకు ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తున్నట్టు చెప్పారు. పార్టీ పటిష్టత కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిస్వార్థంగా పనిచేసే కార్యకర్తలను గుర్తించి వారికి గుర్తింపు ఇవ్వనున్నట్లు తెలిపారు. డివిజన్ కమిటీలలో కూడా సమర్థులైన కార్యకర్తలను అవకాశం కల్పిస్తాన్నారు. నగర కమిటీ నిర్దేశిత సమయం ముగియడంతో కొత్త కమిటీని ఏర్పాటు చేయబోతున్నట్టు తెలిపారు. త్వరలోనే ఈ కమిటీల నియామకం కసరత్తు పూర్తిచేసి, అధికారికంగా ప్రకటిస్తామన్నారు.

రెడ్డి సామాజికవర్గ సంక్షేమానికి కృషి



సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షుడు కర్రి వెంకట్రామారెడ్డి

రాజమహేంద్రవరం సిటీ: రెడ్డి సామాజిక వర్గంలో పేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నట్టు గ్రేటర్ రాజమహేంద్రవరం వేమన రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కర్రి వెంకట్రామారెడ్డి తెలిపారు. కంబాలచెరువులోని సంఘం కార్యాలయంలో మంగళవారం సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర పరిధిలో అవసరమైన వారికి సంఘం ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. భవిష్యత్తులో మరిన్ని చేపట్టేందుకు సభ్యుల సహకారంతో ప్రణాళిక సిద్ధ చేశామన్నారు. వాటిని ఈనెల చివరిలో ప్రకటిస్తాన్నారు. కార్యక్రమంలో సంక్షేమ సంఘం ప్రతినిధులు బస్సా భాస్కరరెడ్డి, పులగం నాగిరెడ్డి, సత్తి బసివిరెడ్డి, గొలుగూరి సూర్రెడ్డి పాల్గొన్నారు.

108 సేవలపై అవగాహన

కడియం: స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో మంగళవారం 108 సేవలపై అవగాహన కల్పించారు. 108 జోనల్ మేనేజర్ గణేష్, జిల్లా మేనేజర్ దాసరి రాజు ఆదేశాల మేరకు ఆశాడే సందర్భంగా ఈ కార్యక్రమం జరిగింది. మెడికల్ ఆఫీసర్ జెస్సీ సుప్రియ మాట్లాడుతూ 108 ద్వారా లభించే సేవలు, సదుపాయాలపై ఆశ కార్యకర్తలు, సచివాలయ ఏఎన్ఎంలు, హాస్పిటల్ సిబ్బందికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఈఎంటీ ఎస్.హనీషా, పైలట్ కె.రాజశేఖర్, 108 డివిజన్ సూపర్ వైజర్ జి.ఆదిత్యరామ్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా నాభూమి- నాదేశం


కాతేరులో ప్రతిజ్ఞ చేస్తున్న లక్ష్మీనారాయణ తదితరులు

రాజమహేంద్రవరం రూరల్: కాతేరు మిలటరీ కాలనీ, దేవీ నగర్ కాలనీ, అఫిషియల్ కాలనీ పరిసర ప్రాంతాల్లో బీజేపీ శ్రేణులు మంగళవారం నా భూమి - నాదేశం కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడూరి లక్ష్మీనారాయణ హాజరయ్యారు. తొలుత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎన్‌వీబీఎస్ ఆచారి, ఓబీసీ మోర్చా జోనల్ ఇన్‌చార్జి కురగంటి సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు కరుటూరి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి తనుబుద్ధి సూర్య భాస్కరరావు, అసెంబ్లీ కో కన్వీనర్ యానాపు ఏసు పాల్గొన్నారు.

సేవలు అభినందనీయం

ప్రకాశం నగర్: ఎన్ఎస్ఎస్ వలంటీర్ల సేవలు అభినందనీయమని మాజీ ఎమ్మెల్సీ నల్లమిల్లి శేషారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక త్యాగరాజ గానసభలో గరికపాటి ప్రవచనంలో ప్రేక్షకులకు వివిధ రకాల సేవందించిన వలంటీర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య కళాశాల డైరెక్టర్ గంగిరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగాం ఆఫీసర్ ఎం.అరుణ్ కుమార్, ప్రిన్సిపాల్ ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆచార్య దేవోభవ..

- వేడుకగా ఉపాధ్యాయ దినోత్సవం
- టీచర్లకు ఘనంగా సన్మానం


ప్రభుత్వ హైస్కూల్లో ఉపాధ్యాయులకు సత్కారం

రాజమహేంద్రవరం రూరల్: సిటీ, రూరల్ నియోజకవర్గాల్లో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటాలకు పూలమాలల వేసి ఘనంగా నివాళులర్పించారు. రూరల్ మండలం కాతేరులోని ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ కళాశాలలో జాతీయసేవాపథకం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ చావాన్ శ్యామ్‌రాజు నాయక్ మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో ఉన్న అజ్ఞానాన్ని తొలగించి, వారిని భారత పౌరులుగా తీర్చిదిద్దడానికి అనుక్షణం ప్రయత్నిస్తుంటారన్నారు. కార్యక్రమంలో బోధన సిబ్బంది డాక్టర్ మాధవీ, డాక్టర్ దయాకర్, డాక్టర్ విజయ్‌కృష్ణ కుమార్, డాక్టర్ వసంత భాను, డాక్టర్ హైమజ్యోతి, డాక్టర్ ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

ఆదర్శప్రాయులు

కడియం: స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో మండల విద్యాశాఖాధికారి-1 వి.లజపతిరాయ్ అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయులందరికీ ఆదర్శనీయులన్నారు. మండల విద్యాశాఖాధికారి-2 వై.నాగేశ్వరరావు మాట్లాడుతూ పనులను వాయిదా వేయకుండా ముందుకు సాగితే ప్రతివారికీ పురోగతి సాధ్యమేనన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న జి.ఆనంద్, కె.రత్నరాజు, సీహెచ్ సుజాత, ఎస్.శివరామకృష్ణ, వై.నాగమణి, ఎం.రామకృష్ణ, కేఎస్ఎస్.శ్రీనివాస్, విద్యాసహాయకులు సూర్య తదితరులను ఎంఈవోలు లజపతిరాయ్, నాగేశ్వరరావు, కాంప్లెక్స్ సెక్రటరీలు జయరాజు, లక్ష్మణ్ కుమార్ ఘనంగా సత్కరించారు. అనంతరం ఎంఈవోలకు సన్మానం జరిగింది. కార్యక్రమంలో ఉపాధ్యాయ నాయకులు కె.జయరాజు, దాసరి శివ, బీఎవీ కుమార్, ఎంఆర్‌సీ సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గురువును గౌరవించాలి

సీటీఆర్ఐ: గురువుని గౌరవిస్తే విద్య(సరస్వతి)ను గౌరవించినట్లేనని జవహర్ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు సత్యనారాయణ అన్నారు. ఆ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక వేంకటేశ్వర నగర్ పార్కులో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తొమ్మిది డాక్టరేట్లు, పోహంగ్ యూనివర్సిటీ దక్షిణ కొరియా నుంచి పోస్ట్ డాక్టరల్ ఫెలోషిప్, ఇంటర్నేషనల్ యూనియన్ ప్యూర్ అండ్ అప్లైడ్ కెమిస్ట్రీ నుంచి యంగ్ సైంటిస్ట్ అవార్డు, రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన నన్నయ యూనివర్సిటీ కెమిస్ట్రీ ప్రొఫెసర్ డాక్టర్ బి.జగన్ మోహన్‌రెడ్డిని సత్కరించారు.

సమాజంలో ఉన్నత స్థానం

కంబాలచెరువు: సమాజంలో గురువులది ఉన్నతస్థానమని అర్బన్ రేంజ్ డీఐ బి.దిలీప్ కుమార్ అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం రాజమహేంద్రవరం అర్బన్ నియోజకవర్గస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. 32 మంది ఉపాధ్యాయులను, 8 మంది సీఆర్పీలను సత్కరించారు. కార్యక్రమంలో అర్బన్ ఎంఈఓ 2 రమా రజనీ, ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బీవీ శారదాదేవి, హెచ్ఎంలు, వల్లి సిల్క్స్ వైస్ ప్రెసిడెంట్ రాజేష్ పాల్గొన్నారు.

- స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మొదటిసారిగా సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుమీద ఉత్తమ అధ్యాపక అవార్డులను ప్రవేశపెట్టినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామచంద్రరావు తెలిపారు. వివిధ కేటగిరిల్లో 10 మందిని ఉత్తమ అధ్యాపకులుగా ఎంపికచేసి వారికి నగదు పురస్కారం, జ్ఞాపిక, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ముఖ్యఅతిథిగా డిగ్రీ ఆర్జేడీ చప్పిడి కృష్ణ హాజరయ్యారు. అకడమిక్ కో ఆర్డినేటర్ ఎంఆర్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.
- తాడితోటలోని సంహిత డిగ్రీ కళాశాలలో గురుపూజా దినోత్సవం నిర్వహించారు. వీటీ కళాశాల విశ్రాంత అధ్యాపకులు మేకా సూర్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు వినయ, విధేయతలతో విద్యను అభ్యసించాలన్నారు. అనంతరం ఆయనను కళాశాల ఏవో జి.బాలకృష్ణ, ప్రిన్సిపాల్ టి.రామకృష్ణ సత్కరించారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.
- స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, రాజమండ్రి ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్పీ.గంగిరెడ్డిని ఆ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి సత్కరించారు. ఎన్‌సీసీ ఆఫీసర్ డాక్టర్ బీహెచ్‌వీ.రమాదేవి మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ ఫణికుమార్, ఎస్‌కేఎస్ రెహ్మాన్, ఎం.చంద్రశేఖర్, డి.రామకృష్ణను సత్కరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాళ్లు పీడీవీ ప్రసాద్, ఆనంద్ పాల్గొన్నారు.
- కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాఘవ కుమారి ప్రసంగించారు. వైస్ ప్రిన్సిపాల్ కేఎస్ రత్నకుమార్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ బి.అనురాధ, స్టూడెంట్ యూనియన్ కో ఆర్డినేటర్ డాక్టర్ సీహెచ్ వీవీ.శ్రీనివాస్, యూనియన్ అడ్వైజరీ మెంబర్లు డాక్టర్ కె.నీరజ, ఎం.శ్రీదేవి, పి.కుసుమ కామేశ్వరి, ఎమ్మెస్ చక్రవర్తి, జి.దివ్యశ్రీ పాల్గొన్నారు.

రాజానగరం: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్ హెచ్‌ఓడీ ఎస్.ఉదయ భాస్కర్‌ను రాజమహేంద్రవరం ఎస్‌బీ మోటార్స్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎస్‌బీ మోటార్స్ ఎండీ రామ్‌కుమార్, జీఎం గుప్తా, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.


కాతేరు వ్యవసాయ కళాశాలలో సర్వేపల్లి చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న డాక్టర్ శ్యామ్‌రాజు నాయక్


కడియం మండల విద్యావనరుల కేంద్రంలో ఉపాధ్యాయులను సత్కరిస్తున్న ఎంఈవోలు


జగన్‌మోహన్‌రెడ్డిని సత్కరిస్తున్న క్లబ్ సభ్యులు

ఉత్తమ ఉపాధ్యాయుడిగా జనార్దనరావు

రాజమహేంద్రవరం రూరల్: హుకుంపేట డిబ్లాక్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఎం.జనార్దనరావు మంగళవారం హోం మంత్రి తానేటి వనిత, ఎంపీ మార్గాని భరత్ రామ్, కలెక్టర్ డా.మాధవీలత చేతులమీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. ఆయనను జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.అబ్రహం, మండల విద్యాశాఖాధికారులు తులసీదాస్, చందుకుమార్, యూటీఎఫ్ ప్రతినిధులు అభినందించారు.

- బొమ్మూరులోని జిల్లా విద్యాశిక్షణాసంస్థ(డైట్)లో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్‌డీవీ రమణ జ్యోతి ప్రజ్వలన చేసి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ రాధాకృష్ణన్ రాజమహేంద్రవరం ట్రైనింగ్ కళాశాలలో అధ్యాపకులుగా పనిచేసి రాష్ట్రపతి పదవికి ఎదిగారన్నారు. ఛాత్రోపాధ్యాయులు ఉపాధ్యాయ వృత్తి గొప్పతనాన్ని తెలియజేస్తూ నాటిక ప్రదర్శించారు.
- రాజవోలు ఎస్సీకాలనీ ఎంపీపీ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు డి.నాగమణి, ఎస్‌జీటీ పి.వెంకటలక్ష్మిని గ్రామపెద్దలు, తల్లిదండ్రులు సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పెయ్యల రాజేష్, మాజీ వైస్ ఎంపీపీ నక్కా రాజబాబు, ఎస్ఎంసీ చైర్మన్ లక్ష్మీదుర్గ పాల్గొన్నారు.


జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకుంటున్న జనార్దనరావు


రాజవోలు ఎంపీపీ ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయులకు సత్కారం

జగన్ పాలనలో అర్హులందరికీ పథకాలు

- పేదల అభ్యున్నతే ఆయన లక్ష్యం
- ఎంపీ భరత్ రామ్


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ భరత్ రామ్

రాజమహేంద్రవరం సిటీ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎంపీ మార్గాని భరత్ రామ్ తెలిపారు. మంగళవారం స్థానిక వేంకటేశ్వర ఆనం కళా కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన పింఛన్లకు సంబంధించి 714 మందికి పత్రాలను ఎంపీ భరత్‌రామ్, వైఎస్సార్ సీపీ సిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ నగరంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లినప్పుడు చాలామంది పేదల కష్టాలు స్వయంగా చూసి బాధ వేసేదన్నారు. అర్హత ఉండి కూడా పెన్షన్ పొందకపోవడానికి అనేక కారణాలు ఉన్నాయన్నారు. వాస్తవంగా వయసు 60 దాటి ఉన్నా ఆధార్ కార్డులో తక్కువ నమోదు అవడం వల్ల పెన్షన్ వచ్చేది కాదన్నారు. ఈ ఇబ్బందులను స్వయంగా చూశాక సీఎం జగనన్నను కలిసి విషయాన్ని ప్రస్తావించామన్నారు. అర్హులైన వారిని గుర్తించి నూతనంగా ఈ పెన్షన్లు శాంక్షన్ చేయించినట్టు చెప్పారు. ఇప్పటి వరకూ నగరంలోని 42 డివిజన్లలో 28,620 మందికి పెన్షన్లు అందుకుంటుండగా తాజాగా మరో 714 పెన్షన్లు కలిపి 29,334 పెన్షన్లు అయ్యాయన్నారు. ఇంకా అర్హత కలిగి పెన్షన్ పొందని వారుంటే వారికీ తప్పక అందజేస్తామని ఎంపీ ప్రకటించారు. టీడీపీ అధినేత చంద్రబాబు అధికార దాహంతో ఆచరణ సాధ్యం కాని హామీలు గుప్పిస్తున్నారని, ఆ మాటలను మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, వైఎస్సార్ సీపీ పార్లమెంట్ అధికార ప్రతినిధి కానుబోయిన సాగర్, శ్రీగౌతమీ జీవకారుణ్య సంఘం చైర్మన్ బర్రే కొండబాబు, కోటిలింగేశ్వర దేవస్థానం చైర్మన్ అరిగెల బాబు, బీసీ సెల్ చైర్మన్ మజ్జి అప్పారావు పాల్గొన్నారు.

నగరంలో శరవేగంగా అభివృద్ధి పనులు

- ఎమ్మెల్సీ రవీంద్రనాథ్
- డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన


ఎమ్మెల్సీ రవీంద్రనాథ్‌ను సత్కరిస్తున్న కో ఆర్డినేటర్ గూడూరి శ్రీనివాస్

రాజమహేంద్రవరం సిటీ: నగరంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ అన్నారు. రూ.96 లక్షల అంచనాతో నిర్మిస్తున్న భారీ డ్రైనేజీకి మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని, దానిలో భాగంగా స్థానిక శ్యామల జంక్షన్ వద్ద భారీ డ్రైనేజీ నిర్మిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, మాజీ కార్పొరేటర్లు మిండి నాగేంద్ర, నీలపాల తమ్మారావు, నాయకులు రొక్కం త్రినాథ్, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనపై అన్ని వర్గాల హర్షం

రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అన్ని వర్గాల ప్రజల మద్దతు లభిస్తోందని ఎమ్మెల్సీ, నియోజకవర్గ పరిశీలకులు వంకా రవీంద్రనాథ్ అన్నారు. రానున్న ఎన్నికల్లో రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ విజయ కేతనం ఎగరవేయాలన్నారు. ఆయన మంగళవారం పార్టీ సిటీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనను కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్సీ రవీంద్రనాథ్ మాట్లాడుతూ జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందుతున్నాయన్నారు. డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిటీలో పార్టీ పటిష్టంగా మారుతోందన్నారు. కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి పాల్గొన్నారు.

సారాబట్టీలపై ఎస్ఈబీ దాడులు


నిందితులతో ఎస్ఈబీ సిబ్బంది

రాజమహేంద్రవరం రూరల్: స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో జిల్లా అధికారి పిట్టా సోమశేఖర్ ఆదేశాల మేరకు ఎస్ఈబీ సౌత్‌స్టేషన్, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది మంగళవారం పిడింగొయ్యిలోని రెండు సారాబట్టీలపై దాడులు నిర్వహించారు. రఘునాథపురానికి చెందిన రేలంగి గోవింద్ ఎలియాస్ పొట్టి గోవిందు, మరుకుర్తి వీరబాబును అరెస్టు చేశారు. వారి నుంచి 35 లీటర్ల సారా, రెండు అల్యూమినియం పాత్రలు, రెండు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. 500 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు సౌత్‌స్టేషన్ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ పీవీ రమణ తెలిపారు. నిందితులు దివాన్ చెరువులో బెల్లం కొనుగోలు చేసినట్లు తెలిపారని, ఆ విషయంపై బుధవారం విచారణ చేపడతామన్నారు.

వీవోఏల సమస్యలు పరిష్కరించాలి

రాజమహేంద్రవరం రూరల్: తమ సమస్యలు పరిష్కరించాలంటూ హుకుంపేటలోని డీఆర్‌డీఏ కార్యాలయం వద్ద మంగళవారం వీవోఏలు ధర్నా నిర్వహించారు. కాలపరిమితి జీవో రద్దుచేయాలని, వేతనాలు పెంచాలని కోరారు. ముందుగా హుకుంపేట సెంటర్ నుంచి డీఆర్‌డీఏ పీడీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ధర్నా చేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.సుందర బాబు, ప్రధాన కార్యదర్శి బి.రాజులోవ మాట్లాడారు. ఏపీ వెలుగు వీవోఏ (యానిమేటర్స్)ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు జి.ప్రమీల, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

గోదావరిలో వృద్ధుడి మృతదేహం

ధవళేశ్వరం: స్థానిక హిందూ శ్మశాన వాటిక వద్ద గోదావరిలో గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహం కొట్టుకువచ్చింది. మంగళవారం సాయంత్రం స్థానికులు స్థానిక వీఆర్‌వోకు సమాచారం అందించారు. దీంతో వీఆర్‌వో ఫిర్యాదు మేరకు పోలీసులు ఆ మృతదేహానికి శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టానికి తరలించారు. ధవళేశ్వరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

రాజమహేంద్రవరం రూరల్: పురుగుల మందు తాగి కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న మన్యం దుర్గ ఎలియాస్ బొక్కా దుర్గ (25) మృతి చెందింది. బొమ్మూరు ఎస్సై వెంకయ్య కథనం ప్రకారం.. రాజానగరం మండలం దివాన్ చెరువు గ్రామానికి దుర్గకు బెంగళూరుకు చెందిన దాసరి శివతో ఏడేళ్ల క్రితం వివాహమైంది. ఇద్దరికీ మనస్పర్థలు రావడంతో విడిపోయారు. దీంతో ఆమె మూడేళ్ల నుంచి దివాన్ చెరువులోని పుట్టింట్లో ఇద్దరు పిల్లలతో ఉంటోంది. అంజనీ కుమార్‌తో కలసి జీవిస్తోంది. గత నెల 17న అంజనీ కుమార్ బయటకు వెళ్తుండగా వెళ్లవద్దని దుర్గ చెప్పింది. ఆమె మాటను లెక్క చేయకుండా అతడు బయటకు వెళ్లడంతో గడ్డి మందు తాగి ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించింది. వెంటనే ఆమెను తొలుత రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి, అక్కడి నుంచి గత నెల 22న కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ దుర్గ సోమవారం మృతి చెందింది. దుర్గ తల్లి మన్యం లక్ష్మి ఫిర్యాదు మేరకు దీనిపై మంగళవారం కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై వెంకయ్య తెలిపారు.

రైల్వే ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

రాజమహేంద్రవరం సిటీ: రైల్వే ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ డివిజనల్ సెక్రటరీ ఆమంచి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక రైల్వే ఇనిస్టిట్యూట్ సమీపంలోని ఎంప్లాయిస్ సంఘ్ ఓపెన్ లైన్ బ్రాంచ్ రాజమహేంద్రవరం కార్యవర్గ సర్వసభ్య సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఓపెన్ లైన్ బ్రాంచ్‌లో పనిచేస్తున్న ఉద్యోగులను కలిసి, వారి సమస్యలపై ఆరా తీశామన్నారు. వాటిని రైల్వే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రైల్వేలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న విజయవాడలో ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. రైల్వే ఉద్యోగుల సంఘం ఆలిండియా సెక్రటరీ జనరల్ మర్రి రాఘవయ్య ఈ ధర్నాకు హాజరవుతున్నారన్నారు. కార్యక్రమంలో రాజమహేంద్రవరం బ్రాంచ్ సెక్రటరీ సుంకర చంద్రమౌళీ, చెర్మన్ నాగేంద్ర కుమార్, కోశాధికారి కె.సతీష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ కల్యాణ్, యూనియన్ గౌరవ చెర్మన్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

మహిళా పక్షపాతి సీఎం జగన్


గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న గూడూరి రాధిక

రాజమహేంద్రవరం సిటీ: సీఎం జగన్‌మోహన్ రెడ్డి మహిళా పక్షపాతి అని, అందుకే పథకాలన్నీ మహిళలకే అందిస్తున్నారని వైఎస్సార్ సీపీ నాయకురాలు, మాజీ కార్పొరేటర్ గూడూరి రాధిక అన్నారు. 39వ డివిజన్ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ లంకా ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం వెంకటేశ్వర అపార్ట్‌మెంట్స్ పరిసర ప్రాంతాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అవి అందుతున్న తీరుపై లబ్ధిదారులను ఆరా తీశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతో జగనన్న పనిచేస్తున్నారన్నారు. ఆయనను మళ్లీ సీఎంగా ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ నాయకురాలు ట్రస్ట్ కమిటీ డైరెక్టర్ సాలా సావిత్రి, ఆర్యాపురం సత్యనారాయణ స్వామి ఆలయ ట్రస్ట్ కమిటీ డైరెక్టర్లు బసరబోయిన విజయ శంకర్, విస్సారపు కాశీ విశ్వనాథ్, రఘుపాత్రుని సాయిబాబా, సీవో చంద్రకళ పాల్గొన్నారు.

ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలు అనైతికం


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సత్యగోపీనాథ్ దాస్

రాజమహేంద్రవరం సిటీ: తమిళనాడుకి చెందిన డీఎంకే మంత్రి ఉదయనిధి స్టాలిన్ హిందూధర్మంపై చేసిన వ్యాఖ్యలు అనైతకమని, వాటిని వెంటనే వెనక్కు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ ధార్మిక విభాగం రాష్ట్ర కన్వీనర్ పరవస్తు సత్యగోపీనాథ్ దాస్ డిమాండ్ చేశారు. మంగళవారం బీజేపీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గణపతి మండపాల వద్ద ఆధ్యాత్మికత కలిగేలా భక్తి సంబంధ కార్యక్రమాలు నిర్వహించాలని నిర్వాహకులకు విజ్ఞప్తి చేశారు. ప్రజలందరూ తొమ్మిది రోజుల పాటు గణపతి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. హిందూధర్మం ఎల్లప్పుడూ ఒకే ధర్మాన్ని ఆచరిస్తుందని, సర్వేజనా సుఖినోభవంతు అనే నినాదంతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరుకుంటుందన్నారు. ఈ ఏడాది కూడా బీజేపీ కార్యాలయంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బొమ్ముల దత్తు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రేలంగి శ్రీదేవి, నగర అసెంబ్లీ కన్వీనర్ యెనుముల రంగబాబు, పార్టీ నాయకులు పిక్కీ నాగేంద్ర, బూర రామచంద్రరావు, వీర వీరాంజనేయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రూ.4 లక్షల ఉపకార వేతనాలు


ఉపకార వేతనాలు పొందిన విద్యార్థులతో సంస్థ సభ్యులు

సీటీఆర్ఐ: ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు రూ.4 లక్షల ఉపకార వేతనాలు అందించడం ఆనందంగా ఉందని వాకర్స్ యోగా లాఫింగ్ క్లబ్ స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షుడు సత్తిబాబు అన్నారు. సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాలలోని ఆనంద్ గార్డెన్స్‌లో విద్యార్థులకు ఉపకార వేతనాలు, వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఏడాదికి 50 మంది పేద విద్యార్థులకు రూ.4 లక్షల ఉపకార వేతనాలు అందిస్తూ, వారి ఉన్నతికి సంస్థ తరపున కృషి చేస్తున్నామన్నారు. ప్రతి నెలా మాదిరిగానే 80 మంది వృద్ధులకు ఒక్కొక్కరికి రూ.500 చొప్పున పింఛన్లు అందజేశామన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు ఏవీ రమణి, రాళ్లబండి సత్యవాణి, ఆర్‌వీవీ సత్యనారాయణను సత్కరించారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకుడు పామర్తి గోపాలరావు, సూరంపూడి తాతారావు, బేరి రత్నం తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడు సత్తిబాబు మృతి

ధవళేశ్వరం: టీడీపీ గ్రామ కమిటీ మాజీ అధ్యక్షుడు పుక్కళ్ల సత్తిబాబు మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి బుధవారం ధవళేశ్వరంలో పుక్కళ్ల సత్తిబాబు మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు. ఆయన కుటుంబాన్ని ఓదార్చారు. నివాళులు అర్పించిన వారిలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి రాంబాబు, మహిళా ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి, టీడీపీ మండల అధ్యక్షుడు మత్సేటి ప్రసాద్, మార్ని వాసుదేవ్, ధవళేశ్వరం గ్రామ కమిటీ అధ్యక్షుడు పండూరి అప్పారావు, ఆళ్ల ఆనందరావు ఉన్నారు.

జగనన్న పాలన దేశానికే ఆదర్శం

సీతానగరం: అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశానికే ఆదర్శంగా నిలిచారని ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల వైఎస్సార్ సీపీ యువజన విభాగం రీజనల్ కో ఆర్డినేటర్ జక్కంపూడి గణేష్ అన్నారు. మండలంలోని మిర్తిపాడులో మంగళవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి జగన్‌తోనే సాధ్యమన్నారు. అర్హతే ప్రామాణికంగా, పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు జరుగుతోందన్నారు. జగన్ పాలనపై ప్రజలందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, ఎంటీటీసీ మాకిరెడ్డి దేవి తదితరులు పాల్గొన్నారు.